
# నరకము

## నిత్య జీవమా లేక నిత్య నాశనమా?



అమేజింగ్ ఫ్యాక్ట్స్

కరపత్రములు

మిమ్మల్ని ప్రభావితము చేయు వాస్తవ సత్యములు

**ఒక** అద్భుతమైన వాస్తవ సత్యము : నవంబరు 22, 1963న జాన్ ఎఫ్. కెన్నెడీ ఒక హంతకుడి చేతిలో మరణించాడని చాలా మంది అమెరికన్లకు తెలుసు – కాని ఆ రోజే మరో ఇద్దరు ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు కూడా మరణించారని కొంతమందికే తెలుసు, నిత్యత్వం గురించి చాలా భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉన్న ఇద్దరు రచయితలు : ఆల్డస్ హక్స్లీ, డిస్టోపియన్ నవల బ్రేవ్ న్యూ వరల్డ్ రచయిత, మరియు సిఎస్ లూయిస్, క్రిస్టియన్ అల్లెగోరీ క్రానికల్స్ ఆఫ్ నార్నియా రచయిత. హక్స్లీ, ఒక అజ్ఞేయతావాది (దేవుడు గాని, అతీతమైన శక్తిగాని లేదని నమ్మే వ్యక్తి లేదా నాస్తికుడు), మరణం తరువాత జీవితమున్నదనే ఆలోచనను అసహ్యించుకున్నాడు, కాని లూయిస్ ఈ మతి భ్రమించిన ప్రపంచానికి నిరీక్షణతో కూడిన ప్రదేశముగా పరలోకాన్ని చూపించాడు. అయితే, పరలోకంలో నిత్యజీవం రక్షింపబడినవారి కొరకు ఎదురుచూస్తుందని బైబిలు స్పష్టంగా వాగ్దానం చేస్తుంది.

మరి పశ్చాత్తాపపడని పాపుల సంగతేంటి? వారు కూడా శాశ్వతంగా – నరకంలో మాత్రమే నివసిస్తారా? వారు కోట్ల కోట్ల సంవత్సరాలు భూమిపై వారి పాపాలకు శిక్షగా నరకాగ్నిలో కాలుతూ ఉంటారా? ఇప్పటివరకు, భూగ్రహంలోని దాదాపు ప్రతి క్రైస్తవుడు నరకయాతనలో కోట్ల మంది ప్రజలు శాశ్వతకాల బాధను అనుభవిస్తారని నమ్ముతున్నారు. అయితే ఇది నిజమా? లేఖనాలు ఏమి చెబుతున్నాయో పరిశీలిద్దాం ...

# నరకము గురించి బైబిలు అసలు ఏమి వెల్లడించుచున్నది?

## 1 స్పష్టమైనది మరియు అపార్థము చేసుకొనుటకు వీలులేనిది

మొదలుపెట్టడానికి ఉత్తమమైన ప్రదేశం లేఖనంలోనే అత్యంత సుప్రసిద్ధ వచనం :

> "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).

జాగ్రత్తగా గమనించండి : ఈ వచనం వాస్తవానికి నశించినవారి గతిని ఎలా వివరిస్తుంది?

వారు నశిస్తారు. "నశించు" అంటే "ఉనికిలో ఉండకపోవడం." నరకంలో శాశ్వతంగా ఉన్న ఎవరినైనా అతడు "నశించాడు" అని చెప్పలేము. నిత్య జీవానికి వ్యతిరేక పదం నిత్య మరణం – శాశ్వతకాల హింస లేదా నరకయాతన కాదు.

ఇంకా, అపొస్తలుడైన పౌలు నశించినవారు "నిత్య నాశనము"తో శిక్షించబడతారని చెప్పాడు (2 థెస్సలొనీకయులకు 1:9). నిత్యము

లేదా శాశ్వతకాలము అంటే ఏమిటి? వారి నాశనము! అంటే దుర్మార్గులు ఇక ఉనికిలో లేకుండా శాశ్వతంగా నాశనం అవుతారు, వారి గతి శాశ్వతకాలం హింసించబడటానికి భిన్నంగా ఉంటుంది.

కీర్తన 37:20, "భక్తిహీనులు నశించిపోవుదురు ... వారు పొగవలె కనబడకపోవుదురు" అని చెప్పుచున్నది, ఇది శాశ్వతకాల హింసలా అనిపిస్తుందా – లేదా నిత్య నాశనంలా అనిపిస్తుందా?

అయితే యేసు ప్రభువు దీని గురించి ఏమన్నాడో చూద్దాం? రక్షింపబడిన మరియు నశించినవారి గతిని క్రీస్తు ఈ విధంగా విభేదించాడు : "వీరు (దుర్మార్గులు) నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు" (మత్తయి 25:46). రెండు కొనలు లేదా ముగింపులు ఉన్నాయి : "నిత్యజీవము" మరియు "నిత్య శిక్ష," తీర్పు స్పష్టంగా ఉంది, అవునా కాదా? శిక్ష యొక్క తుది ఫలితం ఎప్పటికీ తిరిగి రాలేని మరణం.

## 2 "నిత్యాగ్ని" గురించి ఏమిటి?

సొదొమ పట్టణం చేసిన అనేక పాపాలకు, అది "నిత్యాగ్ని దండనను" అనుభవించిందని బైబిలు చెప్పుచున్నదని మీకు తెలుసా? (యూదా 1:7). ఇంకా సొదొమ నేటికీ ఎక్కడో ఒకచోట భూమిపై కాలుతూ ఉన్నదా? లేదు అని, సొదొమ పట్టణం బూడిదగా మారిందని కూడా లేఖనము చెప్పుచున్నది.

(2 పేతురు 2:6 చూడండి.)

**కాబట్టి బైబిలు "నిత్యాగ్ని" అని చెప్పినప్పుడు దాని అర్థము ఏమిటి?**

"శాశ్వతమైనది"గా లేదా "నిత్యమైనది"గా (ఓలం) అని అనువదించబడిన హెబ్రీ పదానికి "పూర్తయింది లేదా అంతమైంది లేదా ముగిసిపోయింది" అని అర్థం. ఉదాహరణకు, ఒక సేవకుడు తన యజమానికి "నిరంతరము" దాసుడైయుండును అని నిర్గమకాండము 21:6 చెప్పుచున్నది, అయితే ఆ సేవ ఆ దాసుడు చనిపోయినప్పుడు ముగిసింది. అలాగే, ప్రవక్తయగు సమూయేలు ఆలయంలో "తిరిగి రాక" (నిరంతరము) ఉండవలసి ఉంది (1 సమూయేలు 1:22), కాని అతడు కూడా చివరికి మరణించాడు. యోనా కూడా తాను "మరెన్నటికి ఎక్కిరాకుండ" (ఎప్పటికీ) తిమింగలం కడుపులో ఉన్నానని చెప్పాడు (యోనా 2:6), అయినప్పటికీ అతను అక్కడ మూడు రోజులు మాత్రమే ఉన్నాడు.

ఎప్పటికీ "ఆరని అగ్ని" నరకాగ్ని ఉంటుందని యేసు ప్రభువు హెచ్చరించిన సంగతేమిటి? (మార్కు 9:44). నరకం యొక్క మంటలు శాశ్వతంగా ఉంటాయనుటకు ఇది సూచన కాదా? శతాబ్దాలకు ముందు, ప్రవక్తయగు యిర్మీయా కూడా యెరూషలేము రాజభవనాలు "ఆర్పుటకు ఎవరికిని సాధ్యముకాని" అగ్నిలో కాలిపోతాయని ప్రవచించాడు (యిర్మీయా 17:27). ప్రవచించినట్లుగానే, బబులోనీయులు వచ్చి యెరూషలేమును

తగలబెట్టారు, అయినప్పటికీ, "ఆర్పుటకు ఎవరికిని సాధ్యముకాని" మంటలు – వాస్తవానికి, చాలా కాలం క్రితమే ఆరిపోయాయి.

అందువల్ల, నరకం గురించి యేసు ప్రభువు ఇచ్చిన హెచ్చరిక – అలాంటి మంటలను ఆర్పుటకు ఎవరికిని సాధ్యము కాదు – అనగా వారు కాలిపోవుట పూర్తయ్యే వరకు ఆరిపోవు అనగా, నశించిన వారు నాశనమయ్యే వరకు మండి, వారు అగ్నిలో బూడిదై నాశనమైపోయిన తరువాత నరకాగ్ని ఆరిపోతుంది.

పౌలు, పేతురు, యేసు ప్రభువు వీరందరూ నశించినవారి చివరి "నాశనము" గురించి హెచ్చరించారు (ఫిలిప్పీయులకు 3:19, 2 పేతురు 2:1, మత్తయి 7:13). రక్షింపబడినవారికి నిత్యజీవము యొక్క వాగ్దానం గురించి ముగ్గురూ మాట్లాడారు (యోహాను 17:3, రోమీయులకు 2:7, 1 పేతురు 1:4). మరొకసారి చెప్పుకుందాం, నిత్యజీవానికి వ్యతిరేకం శాశ్వతమైన హింస లేదా నరకయాతన కాదు, నిత్యజీవానికి వ్యతిరేకం శాశ్వతమైన మరణం.

## 3 నిత్య జీవమా లేక నిత్య మరణమా?

"ఆయన (ప్రభువు) ఎంతో జాలియు కనికరమును గలవాడు" (యాకోబు 5:11). పరిమితులు గల పాప జీవితానికి లక్షలాది మందిని శాశ్వతకాలం నరకయాతనలో హింసించేటప్పుడు, ప్రేమాస్వరూపి అని చెప్పుకునే దేవునిని తిరస్కరించడంలో ప్రజలు

సరైన నిర్ణయాన్ని తీసుకున్నవారిగా సమర్థించబడతారు. శుభవార్త ఏమిటంటే అలాంటి దేవుడు మనకు లేడు, మనకున్న దేవుడు ప్రేమకు ప్రతిరూపమైన దేవుడు!

ఏది ఏమైనప్పటికి, పశ్చాత్తాపపడని పాపులను శాశ్వతంగా జీవించడానికి దేవుడు అనుమతించడు అనేది కూడా అంతే నిజం. “యుగములకు (పరిశుద్ధ జనములకు) రాజా, నీ మార్గములు న్యాయములును సత్యములునైయున్నవి!” (ప్రకటన 15:3).

బదులుగా, దేవుడు మీకు రెండు నిత్యత్వాలను అందిస్తాడు : క్రొత్త భూమిపై శాశ్వతమైన జీవితం (నిత్య జీవము) (2 పేతురు 3:13), లేదా నిత్య మరణము (శాశ్వతమైన నాశనము). దీని విషయమై ప్రతి వ్యక్తి ఎంపిక చేసుకోవాలి.

మరణించే అర్హత లేని యేసు ప్రభువు తన పరిపూర్ణ జీవితాన్ని నీ కొరకు అర్పించాడు. క్రీస్తు రక్షణ ఆహ్వాన ప్రతిపాదనను మీరు అంగీకరించినప్పుడు, మీరు ఆయన కృపతో రక్షింపబడతారు మరియు ఆయన శాశ్వతమైన రాజ్యంలోకి స్వాగతించబడతారు. కానీ ఆయన ప్రేమ నుండి తప్పుకుని పశ్చాత్తాపం చెందడానికి నిరాకరించే వారు నిత్య నాశనాన్ని అనుభవిస్తారు.

మీరు ఏది ఎంచుకుంటారు?




## ఇంకా మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

అయితే మీరు మరణము, నరకము, మరియు మరణము తరువాత జీవితము గురించి మరింత తెలుసుకోవచ్చును. ఈ రోజే "నరకమునకు పర్యవేక్షకుడు సాతానుడా?" అనే స్టడీ గైడ్ పత్రికను **Hell11.AFTV.in** అనే వెబ్‌సైట్‌ను దర్శించి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోండి.

AMAZING FACTS
India
www.AFTV.in
Post Box No 51
Banjara Hills, Hyderabad 500034
+91 916 916 4480 | Bookstore.AFTV.in